## తుమ్మిడిహెట్టి బ్యారేజ్ స్థల పరిశీలన

మంత్రులతో కలిసి సందర్శించిన శ్యామ్ నాయక్

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 9 మే 2026 పేజీలు : 8


# తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు మళ్లీ ఊపు...

రేవంత్ సర్కార్ దృష్టితో “ఉత్తర తెలంగాణ “ రైతుల్లో మళ్ళీ ఆశలు

తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం వరకు సాగునీటి రాజకీయాల పూర్తి





ఉత్తర తెలంగాణ రైతాంగానికి దశాబ్దాలుగా కలగా ఉన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు మళ్లీ ఊపు వచ్చిన సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును తిరిగి ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు వెళ్లాలనే దృఢ సంకల్పంతో ఉన్న నేపథ్యంలో

# బక్రీద్ పండుగ శాంతియుతంగా నిర్వహించాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఖురేషి (స్లాటర్ హౌస్ నిర్వాహకులు)లతో సమావేశం



## రక్తదానంతో ప్రాణదాతగా నిలవండి



**మంచిర్యాల రూరల్ మే08 (ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ తలసేమియా దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యధికరి డా.సుధాకర్ నాయక్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వంశపారంపర్య రక్త సంబంధిత వ్యాధి అని, వివాహానికి ముందు రక్తపరీక్షలు చేయించుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చని తెలిపారు.తలసేమియా బాధిత పిల్లలకు తరచూ రక్త మార్పిడి అవసరమవుతుందని,అందువల్ల ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు మరియు తలసేమియా సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్‌పై ప్రజలకు అవగాహన

**రంగంలోకి దిగిన వార్డు సభ్యుడు జావిద్**

**రాజంపేటలో కార్యక్రమం విజయవంతం**



ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని రాజం పెట్ గ్రామపంచాయతీలో శుక్రవారం ఎస్.ఐ.ఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీఎల్ఓ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు గులాం జావిద్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. స్వయంగా రంగంలోకి దిగిన జావిద్ వార్డు ప్రజలకు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించడంతో పాటు అధికారులకు సహకరించారు. ప్రతి ఇంటికీ సమాచారం చేరవేయడంలో ఆయన చూపిన చొరవను స్థానికులు, అధికారులు అభినందించారు. రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, వార్డు ప్రజలుతదితరులు పాల్గొన్నారు

## తుమ్మిడిహెట్టి బ్యారేజ్ స్థల పరిశీలన మంత్రులతో కలిసి సందర్శించిన శ్యామ్ నాయక్

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు**



**ఆసిఫాబాద్, మే 8:ప్రజా జ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదిత ప్రాణహిత బ్యారేజ్ నిర్మాణ స్థలాన్ని శుక్రవారం రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ బ్యారేజ్ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం తుమ్మిడిహెట్టి పుష్కర ఘాట్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు, నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ శాంతియుతంగా నిర్వహించాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఖురేషి (స్లాటర్ హౌస్ నిర్వాహకులు)లతో సమావేశం**






**మంచిర్యాల, 8, మే (ప్రజా జ్యోతి):** బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ పశువుల రవాణా నియంత్రణ, ప్రభుత్వ నిబంధనల అమలుపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఖురేషి (స్లాటర్ హౌస్ నిర్వాహకులు)లతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేం దుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పశువుల కొనుగోలు, రవాణా, వధ ప్రక్రియల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, కోర్టు మార్గదర్శ కాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పశువుల రవాణా సమయం లో జంతువులకు సరైన సంరక్షణ కల్పిస్తూ మానవత్వంతో వ్యవహరించాలని, వాహనాల్లో అధిక సంఖ్యలో పశువులను ఎక్కించరాదని తెలిపారు. తనిఖీల సమయంలో పోలీస్, వెటర్నరీ, రవాణా శాఖ అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా నకిలీ లేదా చెల్లని వెటర్నరీ సర్టిఫికెట్లు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేని ప్రదేశాల్లో జంతువుల వధ, బహిరంగ ప్రదేశాల్లో మాంసం విక్రయాలు, ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలు, సోషల్ మీడియాలో మత పరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు, వీడియోలు, ఫోటోలు షేర్ చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.అక్రమ పశువుల రవాణా, నిషేధిత జంతువుల వధ, అనుమతు లు లేకుండా స్లాటర్ హౌస్ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్టులు, అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు.పండుగ సమయంలో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సామరస్య వాతావరణం నెలకొనేలా వ్యవహరించాలని ఖురేషి నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించడంతో పాటు వ్యర్థాలను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను ఉపేక్షించబోమని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కే. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ హనూక్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్, ఎస్ఐలు తదితరులు, స్లాటర్ హౌస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నెలవారి మరమ్మత్తుల్లో భాగంగా 4 మండలాల్లో విద్యుత్ అంతరాయం ఏ డి ఈ శ్రీనివాస్ వెల్లడి



**ఖానాపూర్ మే 8 (ప్రజా జ్యోతి)** ప్రతి నెల రెండవ శనివారం మరమ్మత్తుల దృశ్య నెడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ పడుతుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ఖానాపూర్, పెంబి, కడం, దుస్తురాబాద్ మండలాలలోని 33/11కేవీ ఎస్ఎస్ , ఖానాపూర్, సుర్జాపూర్, బీర్ నంది, పాత ఎల్లాపూర్, సత్తనపల్లి , కడం, లింగాపూర్, బెల్లాల్, పెంబి, దస్తురాబాద్ బుట్టాపూర్,సబ్‌స్టేషన్ల నెలవారి మరమ్మత్తుల కొరకు 33కెవి ఖానాపూర్, పెంబి, కడం ఫీడర్ పైన చెట్ల కొమ్మలను తొలగించుటకు సిబ్బందితో పనులు నిర్వహిస్తున్నామన్నారు విద్యుత్ లైన్లో ఉన్న మరమ్మతులను సరి చేయుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటికీ విద్యుత్ అంతరాయం కలుగుతుంది కాబట్టి ప్రజలు ఈ అసౌకర్యాన్ని మన్నించి విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సంస్థకు సహకరించగలన్నారు రైతులకు ముఖ్య గమనిక త్రీఫేస్ కరెంటు అంతరాయమును (పోయిన కరెంటు నాలుగు గంటలు) రాత్రి సమయంలో ఇవ్వడం జరుగుతుందని ఈ విషయాన్ని గమనించి ప్రజలు తమకు తమ సిబ్బందికి సహకరించాలని విద్యుత్ సబ్ డివిజనల్ అధికారి, టి. శ్రీనివాస్,తెలిపారు

## చింతలపల్లి, బాదంపల్లి మత్స్యకార సొసైటీకి నూతన కార్యవర్గం ఎన్నిక



**జన్నారం,మే8(ప్రజాజ్యోతి)** చింతలపల్లి, బాదంపల్లి ఫిషర్‌మెన్ కో–ఆప్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం.తిరుపతి రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.అధ్యక్షుడిగా జింక లక్ష్మి రాజం ఉపాధ్యక్షుడుగా నర్సయ్య,కార్యదర్శిగా ఎర్ర రాజన్న, సభ్యులుగా జినుక నరేష్, జినుక వెంకటేష్ జింక గంగయ్య,బొరే రాజయ్య ,కల్లెడ అచ్చయ్య, జింక రాకేష్, దుబ్బయ్య, రామయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారి ఎం.తిరుపతి రెడ్డి అభినందనలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చింతలపల్లి సర్పంచ్ పంజాల సురేష్, ఈఓ రాము, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమరయోధులు భాయ్ బాల్ముకుంద్ వర్ధంతి వేడుకలు



**మందమర్రి టౌన్ మే 8 ప్రజా జ్యోతి** మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతులు శుక్రవారం తన నివాసంలో బాయ్ బాల్ముకుండ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను నేటి యువతకు తెలియజేయాలని మహనీయుల జయంతి, వర్ధంతి లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాయ్ బాల్ముకుండ్ 1889లో జీలం జిల్లాలోని (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది) కరియాలా గ్రామంలో జన్మించారు. ప్రముఖ హిందూ అమరవీరుడు భాయ్ మతీ దాస్ కుటుంబానికి చెందిన విప్లవకారుడు. భాయ్ పర్మానంద్ సోదరుడు భాయ్ బాల్ముకుంద్ (1889 – 8 మే 1915) భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ విప్లవకారుడు. ఆయన బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి అమరులయ్యారు. 1912లో ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో లార్డ్ హార్డింగ్‌పై జరిగిన బాంబు దాడిలో (ఢిల్లీ కుట్ర కేసు) పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు.గదర్ పార్టీ వ్యవస్థాపక సభ్యులతో కలిసి పనిచేశారు. బ్రిటీష్ ప్రభుత్వం ఢిల్లీ కుట్ర కేసులో ఆయన్ను దోషిగా తేల్చి,1915 మే 8న అంబాలా సెంట్రల్ జైలులో ఉరి తీయబడ్డ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన ఉరితీసిన ప్రదేశంలో (ఢిల్లీ గేట్, మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజ్) అమరవీరుల స్మారకం నిర్మించబడింది. భాయ్ బాల్ముకుంద్ దేశ స్వాతంత్ర్యం కోసం పిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం రాజు, రాజయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో మలేరియాపై అవగాహన



**జన్నారం,మే8(ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జన్నారం మండలంలోని గిరిజన గ్రామమైన సింగరాయిపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గిరిజనులకు మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించారు.వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి డ్రై డే నిర్వహించారు.అలాగే తలసేమియా డే సందర్భంగా గర్భవతుల కు,కిశోర బాలికలకు మరియు గ్రామ ప్రజలకు తల సేమియా వ్యాధి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడసం రజిత రాంపాల్, ఉపసర్పంచ్ వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి నవనీల, హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్, ఏఎన్ఎం పద్మ ఆశా తిరుమల తదితరులు పాల్గొన్నారు

## స్వీయ గణనతో జనగణన సులభతరం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 8 మే (ప్రజా జ్యోతి):**జనగణన––2027లో భాగంగా స్వీయ గణన విధానం ద్వారా కార్యక్రమం మరింత సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని ఐబీ చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు శుక్రవారం నిర్వహించిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచా లకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉప గణాంక అధికారి రాజేందర్ తదితర అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల్లో స్వీయ గణనపై అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు అవగాహన కలిగించేలా ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు స్వీయ గణనలో భాగస్వాములు కావాలని కోరుతూ నినాదాలు చేసినట్లు తెలిపారు."మన వివరాలు మనమే నమోదు చేద్దాం", "స్వీయ గణనతో జనగణన సులభతరం", "జనగణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత" వంటి సందేశాలతో ప్రజలను చైతన్య పరిచినట్లు తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమన్నారు.ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియో గించుకుని ఈ నెల 10 లోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం స్వీయ గణనపై అవగాహన పాటలు ఆలపించింది.ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ముఖ్య గమనిక

**నేడు నస్పూర్ సబ్ స్టేషన్, ఆర్‌కే–6 సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్‌కు అంతరాయం**




**మంచిర్యాల,8, మే (ప్రజా జ్యోతి):** నేడు (9వ తేదీన) రెండవ శనివారం సంద ర్భంగా ఉదయం 9 గంట ల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నస్పూర్ సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ నస్పూర్ సబ్ స్టేషన్ అలాగే ఆర్‌కే–6 సబ్ స్టేషన్‌లలో లైన్ మరమ్మ త్తు పనులు నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ మరమ్మత్తుల కారణంగా ఆయా సబ్ స్టేషన్‌ల పరిధిలో ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని విద్యుత్ శాఖ ఏఈ, ఏడీఈ మంచిర్యాల రూరల్ కోరారు.

## మహిళా రక్షణే షీటీమ్ ధ్యేయం

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**షీటీమ్, ఏహెచ్‌టీయూ, భరోసా కేంద్రాల పనితీరుపై సమీక్ష**



**మంచిర్యాల, 8, మే (ప్రజాజ్యోతి):** మహిళల రక్షణ, భద్రతే షీటీమ్ ప్రధాన ధ్యేయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో షీటీమ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీ యూ), భరోసా కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశాను నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మహిళలకు షీటీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పాఠశాల లు, కళాశాలలు, ప్రధాన కూడళ్లు, బస్టాండ్ ప్రాంతాల్లో మహిళ ల భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సూచించారు.భరోసా కేంద్రాల్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశిం చారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలికలకు సంబంధించిన కేసులు పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన వెంటనే బాధితులకు అవసరమైన సహాయం అందించాలని, వారి మానసిక పరిస్థితి, విద్యా స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. పిల్లల అశ్లీల వీడియో లు, అత్యాచారాలు, సామూహిక అత్యాచారాలకు సంబంధించి న వీడియోలను అప్‌లోడ్ చేయడం లేదా డౌన్‌లోడ్ చేయడం ఐటీ చట్టంలోని సెక్షన్ 67(బి) ప్రకారం నేరమని సీపీ హెచ్చరించారు. మహిళలు, యువతులు అత్యవసర పరిస్థితుల్లో షీటీమ్ నంబర్లకు లేదా డయల్ 100కు కాల్ చేసి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ షీటీమ్: 63039 23700, పెద్దపల్లి జోన్: 87126 59384, మంచి ర్యాల జోన్: 87126 59385 అని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఇన్‌స్పెక్టర్ భీమేష్, పెద్దపల్లి ఏహెచ్‌టీయూ ఎస్ఐ శైలజ, మంచిర్యాల జోనల్ షీటీమ్ ఇన్‌చార్జ్ మహిళా ఎస్ఐ ఉషారాణి, భరోసా కేంద్రం, షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# " తుమ్మిడిహట్టి ప్రాజెక్టు " కు మళ్లీ ఊపు...

## రేవంత్ సర్కార్ దృష్టితో "ఉత్తర తెలంగాణ " రైతుల్లో మళ్ళీ ఆశలు

## తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం వరకు సాగునీటి రాజకీయాల పూర్తి కథ

ప్రత్యేక కథనం ప్రజా జ్యోతిలో





**మంచిర్యాల, మే 8 (ప్రజా జ్యోతి):**ఉత్తర తెలంగాణ రైతాంగానికి దశాబ్దాలుగా కలగా ఉన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు మళ్లీ ఊపు వచ్చిన సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును తిరిగి ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు వెళ్లాలనే దృఢ సంకల్పంతో ఉన్న నేపథ్యంలో శుక్రవారం పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించడం రాజకీయ, సాగునీటి వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ప్రాంతాన్ని శుక్రవారం కార్మిక , గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి , బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ తదితరులు సందర్శించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, నీటి వనరుల వినియోగం, భవిష్యత్తులో సాగునీటి అవకాశాలు, స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాల పై అధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పరిణామంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యంగా మంచిర్యాల, చెన్నూరు, లక్షెట్టిపేట, జైపూర్, రెబ్బెన, అసిఫాబాద్, కాగజ్‌నగర్, నిర్మల్ తదితర ప్రాంతాల రైతులు ప్రాజెక్టు అమలైతే సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును మళ్లీ ముందుకు తీసుకురావడం ఉత్తర తెలంగాణ సాగునీటి రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు.

**కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన " ప్రణహిత--చేవెళ్ల సృజల స్రవంతి ప్రాజెక్ట్ " .....**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో "ప్రణహిత--చేవెళ్ల సుజల స్రవంతి" ప్రాజెక్టు ప్రతిపాదన ముందుకు వచ్చింది. గోదావరి జలాలను తెలంగాణ ప్రాంతానికి మళ్లించి లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో దీనిని రూపుదిద్దారు. ఆ సమయంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పొన్నాల లక్ష్మయ్య పనిచేశారు. తర్వాత రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాల కాలంలో కూడా ఈ ప్రాజెక్టు చర్చలో నిలిచింది. ప్రాజెక్టుకు మొదట సుమారు 38 వేల కోట్ల అంచనాలు రూపొందించగా, తర్వాత అవి 40 వేల కోట్లకు పైగా పెరిగినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

**పైపుల పనులు.. ప్రారంభ ఖర్చులు......**

ప్రణహిత--చేవెళ్ల ప్రాజెక్టులో భాగంగా కొన్ని ప్రాంతాల్లో పైపులైన్‌లు, కాలువలు, భూసేకరణ, ప్రాథమిక నిర్మాణ పనులు చేపట్టారు. అప్పటివరకు సుమారు రూ.5 వేల కోట్లకు పైగా వివిధ పనులపై ఖర్చు అయినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే పూర్తి స్థాయి పర్యావరణ, అటవీ, అంతర్రాష్ట్ర అనుమతులు లేకుండానే పనులు చేపట్టారనే విమర్శలు అప్పట్లో వినిపించాయి.

**తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై రైతుల ఆశలు ..............**

గోదావరి నదిపై మహారాష్ట్ర సరిహద్దు సమీపంలోని తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మించి నీటిని ఎత్తిపోసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణకు సాగునీరు అందించాలనేది ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. ప్రాజెక్టు పూర్తిగా అమలైతే ..వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు అంది వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ పంటల దిగుబడుల పెరుగుదల ఉంటుంది .అంటీ కాదు భూగర్భ జలాల పెరుగుదల తో బోర్లు ఎండిపోవడం తగ్గడం, రైతుల వలసలు తగ్గడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం వంటి ప్రయోజనాలు కలుగుతాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

**మహారాష్ట్ర అభ్యంతరాలతో నిలిచిన ప్రాజెక్టు...........**

తుమ్మిడిహట్టి వద్ద భారీ నిల్వ సామర్థ్యంతో బ్యారేజ్ నిర్మిస్తే మహారాష్ట్రలో ముంపు ప్రాంతాలు పెరుగుతాయని ఆ రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. ఎఫ్ఆర్ఎల్ తగ్గించాలని మహారాష్ట్ర పట్టుబట్టడంతో ప్రాజెక్టు సామర్థ్యం తగ్గిపోయిందని అధికారులు పేర్కొన్నారు. దీంతో తెలంగాణ అవసరాలకు తగిన స్థాయిలో నీటి నిల్వ సాధ్యం కాదని భావించారు. అయితే తెలంగాణ ఏర్పాటుతో పరిస్థితి మారింది .2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణహిత చేవెళ్ల డిజైన్‌ను పూర్తిగా మార్చింది.తుమ్మిడిహట్టి స్థానంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలతో కూడిన భారీ "కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు"ను నిర్మించాలని నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రారంభంలో సుమారు 80 వేల కోట్ల అంచనాలు ప్రకటించారు. తర్వాత పంప్ హౌస్‌లు, కాలువలు, భూసేకరణ, విద్యుత్ వ్యవస్థలు, రీడిజైన్‌ల కారణంగా ఖర్చు భారీగా పెరిగింది. ప్రతిపక్షాల ఆరోపణల ప్రకారం మొత్తం వ్యయం 1 లక్ష కోట్ల నుంచి 1.30 లక్షల కోట్లకు పైగా చేరిందని చెబుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒకటిగా ఉండటంతో భారీ వ్యయం సహజమని సమర్థించింది.

**టీఆర్ఎస్ హయాంలో కీలక నేతలు.....**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా టి. హరీష్ రావు కీలక పాత్ర పోషించారు. అతి తక్కువ సమయంలో భారీ ప్రాజెక్టును పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేశామని బీఆర్ఎస్ నాయకులు గొప్పగా ఇప్పటికి చెబుతుంటారు .ఇదిలాఉండగా కాళేశ్వరం ప్రాజెక్టుపై అనుమతులపై కూడా అనేక వివాదాలు నెలకొన్నాయి. ప్రతిపక్షాల ఆరోపణలు ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నాయి .పూర్తి స్థాయి అనుమతులు లేకుండానే పనులు చేపట్టారని, అంచనాలను పలుమార్లు పెంచారని, భారీ అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టారని, ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ మాత్రం రాష్ట్ర ప్రయోజనాల కోసమే వేగంగా పనులు పూర్తి చేశామని చెబుతోంది.

**మేడిగడ్డ ఘటనతో మళ్లీ చర్చ.................**

ఐతే మేడిగడ్డ బ్యారేజ్‌లో పియర్లు కుంగిన ఘటన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాణ్యత లోపాలు, అవినీతి జరిగిందని ఆరోపిస్తుండగా, బీఆర్ఎస్ మాత్రం రాజకీయ కక్ష సాధింపే లక్ష్యమని పేర్కొంటోంది. కాంగ్రెస్ నాయకుల విమర్శలు మాటల ప్రకారం .తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారని, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగల ప్రాజెక్టును వదిలేశారని కాళేశ్వరం పేరుతో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారు. ఇక బీజేపీ నాయకులు ఆరోపణల ప్రకారం ,డిజైన్ మార్పుల వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని, అప్పుల భారం పెరిగిందని, నాణ్యత లోపాలు బయటపడ్డాయని, కేంద్ర సంస్థల సూచనలను పట్టించుకోలేదని విమర్శిస్తున్నారు.

**ప్రణహిత-చేవెళ్ళ సృజల స్రవంతి ప్రాజెక్ట్ - రైతుల్లో మళ్లీ ఆశలు......**

ఏది ఏమైనా తాజాగా మంత్రుల బృందం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును సందర్శించడం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుపై సానుకూల సంకేతాలు ఇవ్వడంతో ఉత్తర తెలంగాణ రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ప్రాజెక్టు అమలైతే మంచిర్యాల, చెన్నూరు, లక్షెట్టిపేట, రెబ్బెన, అశిఫాబాద్, నిర్మల్ తదితర ప్రాంతాల్లో వ్యవసాయ రంగానికి కొత్త ఊపు వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగ కొన్ని ప్రజల్లో ప్రధాన ప్రశ్నలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి.తుమ్మిడిహట్టి మళ్లీ పునరుద్ధరణ అవుతుందా? కాళేశ్వరం తర్వాత కొత్త సాగునీటి విధానం ఏమిటి? వేల కోట్ల ప్ర జాధనం సక్రమంగా వినియోగించబడిందా? చివరకు రైతుకు పూర్తి స్థాయి నీరు అందుతుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు ఉత్తర తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. చివరికి రైతుకే నీరు చేరాలన్నదే ప్రస్తుత రేవంతరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాబట్టి ప్రాజెక్టుల పేర్లు మారినా, ప్రభుత్వాలు మారినా రైతు ఆశ మాత్రం ఒక్కటే.. పొలానికి నీరు చేరాలి. తుమ్మిడిహట్టి అయినా.. కాళేశ్వరం అయినా.. చివరకు రైతు భూమి పచ్చబడితేనే వేల కోట్ల ప్రజాధనం సార్థకం అవుతుందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మత్స్యశాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహణ

## మత్స్యకారులు, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## చేపల ఉత్పత్తి పెంపుతో ఆదాయం పెరుగుతుందని అధికారుల సూచన

**మంచిర్యాల, 8,మే (ప్రజా జ్యోతి):**ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళికలో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు శుక్రవారం నస్పూర్ మండలం సీతారాంపల్లి రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్స్యశాఖ ఏడీఏ ఆర్. అవినాష్, పశు సంవర్ధక శాఖ అధికారి తిరుపతి హాజరై మందమర్రి, మంచిర్యాల, నస్పూర్ మండలాలకు చెందిన బెస్త సంఘ సభ్యులు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మత్స్యశాఖ పథకాల ద్వారా చేపల ఉత్పత్తిని పెంచుకోవాలని, ముర్రెల్ క్లస్టర్ ద్వారా మత్స్యకారులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, సబ్సిడీ పథకాలను మహిళలు, మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద వ్యక్తిగత చేపల చెరువుల నిర్మాణానికి జనరల్ వర్గాలకు 40 శాతం, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు 60 శాతం సబ్సిడీ అందుబాటు లో ఉందని వివరించారు. పశు సంవర్ధక శాఖ అధికారి తిరుపతి మాట్లాడుతూ, తమ శాఖ ద్వారా అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలు, పశుసంవర్ధక కార్యక్రమాలపై రైతులకు వివరించారు. రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి



వచ్చిన జేడీఏ సుచరిత రైతులకు వ్యవసాయ శాఖ పథకాలు, మట్టి పరీక్షలు, సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యత, సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. డీఏఓ సురేఖ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలు, వరి సన్నల సాగుకు అనువైన రకాల గురించి రైతులకు తెలియజేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ జేడీఏ సుచరిత, డీఏఓ సురేఖ, ఏడీఏ కృష్ణ, ఏడీఏ (పశు సంవర్ధక శాఖ) అవినాష్, ఫ్యాకల్టీ నరేష్, ఎంఏఓ మహేందర్, ఏఓ రజిత, హెచ్ఓ సహజ, ఏఈఓ తిరుపతి (మందమర్రి), సంధ్య, ఏఎంసీ డైరెక్టర్లు మల్లేష్, లింగయ్య, ఆత్మ డైరెక్టర్ మోహన్ రావు, రైతులు, బెస్త సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కోటి 54 లక్షల నిధులతో వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.

## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం. ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**జన్నారం,మే8(ప్రజాజ్యోతి)**జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పొనకల్, బాదం పెల్లి గ్రామాల మధ్య కోటి 54 లక్షల తో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ వంతెన నిర్మాణం వల్ల వర్షాకాలంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.

**కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ**

జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం రోజున ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేద ఆడపడుచు వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

**ఫాస్టాగ్ చెక్పోస్ట్ ప్రారంభం**

జన్నారం మండలంలోని ఇంధనపల్లి వద్ద అడవి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫాస్టాగ్ చెక్పోస్ట్ ను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మంచిర్యాల జిల్లా డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి ప్రారంభించారు. స్థానికేతర వాహనాలకు మాత్రమే ఫాస్టాగ్ వర్తిస్తుందని, స్థానిక వాహనాలపై ఎలాంటి రుసుము ఉండదని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ,డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సయ్యద్ ఇసాక్,దుమల్ల రమేష్,ముత్యం సతీష్,మోసిన్ ఖాన్, ఇందయ్య,రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మండోకర్‌వాడలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు**



**ఆసిఫాబాద్ మే 8 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని మండోకర్ వాడలో గురువారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులు బుడే కవిత, విట్టల్‌కు మంజూరైన ఇంటి గృహప్రవేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఇంటిని ప్రారంభించారు. అనంతరం గుర్నూలే నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాబోరే గణేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, మండల యువజన అధ్యక్షులు ఉప్పుల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, సెల్వట్కార్ పేంటు, ఉగ్రే ధర్ము, కాలనీ పెద్దలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజీవ్ నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు**

**రేపు ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత**




**మంచిర్యాల, 8,మే (ప్రజా జ్యోతి):**విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా మే 9, 2026న రాజీవ్ నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లోనిర్వహించనున్న మరమ్మత్తు పనుల కారణంగా ఉదయం 8:30 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అంతరాయం రాజీవ్ నగర్, తెలంగాణ నగర్, దొరగారిపల్లి, గాంధీనగర్, గోపాల్‌వాడ, హమాలివాడ, సూర్యనగర్, సప్తగిరి కాలనీ, సున్నంబట్టివాడ, తిరుమలగిరి కాలనీ, కైలాసగిరి కాలనీ, శ్రీశ్రీ నగర్, ఎస్ఆర్ఆర్ కాలనీ, అశోక్ రోడ్, తిలక్ నగర్, సాయికుంట తదితర ప్రాంతాల్లో ఉండనున్నట్లు వెల్లడించారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏడీఈ వేణుగోపాల్, ఏఈ మంచాల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## కిక్‌బాక్సింగ్‌లో సత్తా చాటిన రామకృష్ణాపూర్ క్రీడాకారులు



రామకృష్ణాపూర్, మే 8(ప్రజా జ్యోతి):మాదారం టౌన్‌షిప్ సింగరేణి హాల్‌లో గత నెల 28న నిర్వహించిన జిల్లా స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో రామకృష్ణాపూర్‌కు చెందిన 8 మంది క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు వెయిట్ కేటగిరీల్లో బంగారు పతకాలు సాధించారు. తస్విక, మనీష్, సమ్‌వేద్య, శ్రావ్య, ఆరోహి, మౌనిక, మాధురి, అశ్విత్ గోల్డ్ మెడల్స్ గెలుచుకుని పట్టణానికి గర్వకారణంగా నిలిచారు.ఈ సందర్భంగా గురువారం రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ క్రీడాకారులను, కోచ్ జూల శ్రీనివాస్‌ను అభినందించి పారితోషికం అందజేశారు. అనంతరం కోచ్‌ను సన్మానించారు. పిల్లలు మొబైల్స్‌కు అలవాటు పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కిక్‌బాక్సింగ్ వంటి క్రీడలు శారీరక, మానసిక దృఢత్వంతో పాటు సెల్ఫ్ డిఫెన్స్‌కు ఎంతో ఉపయోగపడతాయని ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు సహాయం అందిస్తున్న వడివేలును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## పీఎం శ్రీ జడ్పీఎస్ ఎస్ మాస్కాపూర్ లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

హెచ్‌ఎం జాడి శ్రీనివాస్ వెల్లడి



ఖానాపూర్ మే 8 (ప్రజా జ్యోతి )తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీఎం శ్రీ పాఠశాలల సమ్మర్ క్యాంప్ కార్యక్రమం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పాఠశాలలో మే 11 నుండి మే 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ తెలిపారు.ఈ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థుల కోసం గేమ్స్, సంగీతం, నృత్యం, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, చెస్, ఇండోర్ గేమ్స్, యోగా వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. 14 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను పాట వాళ్లను కనపరచి అభివృద్ధి చేసుకోవాలని శ్రీనివాస్ కోరారు రిజిస్ట్రేషన్ ఇతర వివరాల కొరకు సెల్ నెంబర్ 8501004551 సంప్రదించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ కోరారు..

## కాగజ్‌నగర్ పేపర్ మిల్లును సందర్శించిన మంత్రి జూపల్లి



కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 08 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లు సిబ్బంది స్వాగతం పలికారు అనంతరం మిల్లులోని వివిధ విభాగాలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు కలప నుంచి కాగితం తయారయ్యే వివిధ దశలను మంత్రి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కలపను ముక్కలుగా చేయడం (చిప్పింగ్), ఆపై గుజ్జుగా మార్చడం, రసాయనాల వినియోగం నుంచి తుది దశలో పేపర్ రోల్స్ సిద్ధమయ్యే వరకు సాగే సంక్లిష్ట ప్రక్రియను, యంత్రాల పనితీరును మిల్లు సాంకేతిక నిపుణులు వివరించారు ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె హరిత ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు

## విద్యా ప్రగతికి ప్రణాళికాబద్ధంగా అడుగులు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 8 ,( ప్రజాజ్యోతి ).రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్నతో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 11 నుండి 17 వరకు చేపట్టనున్న వారాంత కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులకు శంకుస్థాపనలు చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమెడియల్ తరగతులు పూర్తి చేసి, పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక రెమెడియల్ తరగతులను ప్రారంభించాలని తెలిపారు.ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. "సెలెక్టివ్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్" కింద నియోజకవర్గ స్థాయిలో సర్పంచులకు ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహించి, పాఠశాలల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా "జయశంకర్ బడిబాట", మెగా టీచర్-పేరెంట్ మీటింగ్, లైబ్రరీ డే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు "కళావైభవం" పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వారాంతంలో "విద్యా విజయోత్సవం" ఘనంగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



జన్నారం,మే8(ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని టీజీపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. రైతుల సౌకర్యార్థం గ్రామంలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ స్వరూపా దేవయ్య, గ్రామ ఉపసర్పంచ్ విలాస్, జన్నారం మండల పెరుక సంఘ అధ్యక్షుడు శివలింగు, గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనపై అవగాహన కల్పించేందుకు భారీ మారథాన్ నిర్వహణ

జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా






నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 8 ,( ప్రజాజ్యోతి ). దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్మల్ పట్టణంలో భారీ మారథాన్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ఈ మారథాన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జనగణన అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించ దంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక చేపడుతుందని వివరించారు. జనగణన-2027లో భాగంగా ప్రతి పౌరుడు "స్వీయ గణన" (సెల్ఫ్ ఎన్యూమరేషన్ ) విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు. అవగాహన లేని వారికి ఇతరులు సహకరించాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సి పి ఓ జీవరత్నం, డి వై ఎస్పీ ఓ కాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎల్‌డీఎం రామ్ గోపాల్, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పీజీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలపై కళాజాత ప్రదర్శన




**జన్నారం, మే8(ప్రజాజ్యోతి)** రామగుండం కమిషనరేట్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కళాబృందం కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్‌లో వచ్చే నమ్మకం లేని లింక్‌లను క్లిక్ చేయకూడదని,ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, ఎవరికీ చెప్పకూడదని మోసపోయామని తెలిసిన వెంటనే 24 గంటలలోపు 1930 నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. గంజాయి,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్లావత్ సంగీత, ఉపసర్పంచ్ నాగేష్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## సమగ్ర కుల గణన ఏది?లికేంద్ర క్యాబినెట్ ను ప్రశ్నిస్తున్నాం

**టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**






**మే 8 సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ వ్యవస్థాప కులు రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జాతీయ జన గణనలో సమగ్ర కుల గణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ గత ఏడాది తీసుకున్న నిర్ణయం ఏమైనదని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా చేపడుతు న్న తొలి దశ కుటుంబాల లెక్కింపులో ఓబీసీ కుటుంబాలను ఎందుకు లెక్కించట్లేదని సవాలు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ (డి)) పార్టీ వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకులతో కలిసి మాట్లాడుతూ మహిళా బిల్లులో ఓబీసీ మహిళ లకు సబ్ కోటా ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీల విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల ను 42 శాతం పెంచుతూ ఏకగ్రీవ ఆమోదముతో చేసిన చట్టాన్ని గత ఏడాదిగా ఆమోదించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా బిసి, ఎస్సి, ఎస్టి రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎందుకు ఎత్తివేయట్లేదని అదేవిధంగా పదకొండు ఏళ్ల పరిపాలనలో 80 కోట్ల మంది బీసీల నిలదీశారు. దేశంలోని ఓబీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఎందుకు పెంచట్లేదని ప్రశ్నించారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

**డోడ్డీగూడలో ఉప సర్పంచ్ బృందం పర్యటన**

**కార్మికులకు మెరుగైన సౌకర్యాలు**



**ఆసిఫాబాద్, మే 8 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం డోడ్డీగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను గురువారం ఉప సర్పంచ్ దుర్గం భీంరావ్ బృందం పరిశీలించింది. ఎనగొంది, డోడ్డీగూడ గ్రామాల్లో పనుల నాణ్యత, పురోగతిని పరిశీలించి సూచనలు చేశారు. ఆశా వర్కర్లకు టాబ్లెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్మికులకు గ్రీన్ మ్యాట్, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి, వార్డు మెంబర్లు నాగోశే నిర్మల, మాడవి పగ్గుబాయి, ఆత్రం విమలబాయి, సీనియర్ మేట్లు మాడవి సోనేరావు, ఆత్రం ఆనంద్ రావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 8 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం నిల్వ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తుగా అదనపు స్థలాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, గోదాముల లభ్యత, రవాణా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని సూచించారు. నిల్వ సామర్థ్యం సరిపోని పక్షంలో ప్రైవేట్ గోదాములు, ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు అవసరమైన మేర లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో సరిపడా లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం తూకంలోనూ, రవాణాలోనూ ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా సంక్షేమం: మంత్రి జూపల్లి

**కాగజ్‌నగర్‌లో 288 మందికి ఇండ్ల పట్టాలు**

**ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత త్వరలో: మంత్రి హామీ**



**ఆసిఫాబాద్ మే 8 ప్రజా జ్యోతి** రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్ క్లబ్‌లో ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే పట్టాల పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితికా పంత్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో కలిసి 288 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. బోరిగాంలో 2బీహెచ్‌కే ఇళ్లు పూర్తయ్యాయని, కాగజ్‌నగర్‌కు 630 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. మొదటి విడతలో రాని వారికి రెండో విడతలో ఇస్తామన్నారు. పట్టణాభివృద్ధికి రహదారి విస్తరణ, సీసీ రోడ్లకు నిధులు ఇస్తామని, కొమురం భీం ప్రాజెక్టు పనులు సీడబ్ల్యూసీ నివేదిక తర్వాత ప్రారంభిస్తామని చెప్పారు. ప్రాణహితపై బరాజ్ నిర్మాణం అవసరమని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు.

## అటవీ శాఖ అధ్వర్యంలోపలు చెక్ పోస్టులను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 8 (ప్రజాజ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలోని అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొత్తగా ఏర్పాటు చేసిన పలు చెక్ పోస్టులను ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారంజెండా ఊపి చెక్ పోస్ట్ వద్ద వాహనాలను ప్రారంభించారని అన్నారు సందర్భంగా ఎమ్మెల్యేబొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అటవీ శాఖ అధ్వర్యంలో కడెం మండలం పాండవపూర్,జన్నారం మండలం ఇందిన్ పల్లి, తపల్పూర్ ఉట్నూర్ మండలం కొత్తగూడ మొత్తం 4 చెక్ పోస్టులు ప్రారంభించారు

**లోకల్ వాహనాలకు మినహాయిస్తాం**

అటవీ సంరక్షణ పర్యావరణ పరి రక్షణ దృష్ట్యా అధికారులు ఈ చెక్ పోస్టులను గతంలోనే ఏర్పాటు చేసిన అప్పటికి లోకల్ వాహనాలను మినహాయించాలనే ఉద్దేశంతో ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇప్పుడు నియోజకవర్గంలో రోజు తిరిగే లోకల్ వాహనాలకు మినహాయింపు కలిగిస్తూ చర్యలు చేపట్టి ప్రారంభిస్తున్నాం అన్నారు. అటవీ అధికారులు ప్రజలకు వాహనదారులకు అందుబాటులో ఉంటూ రక్షణగా నిలవాలన్నారు, అటవీ జంతువులు, సంపద పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ జిల్లా అధికారులు స్థానికులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ



**ఖానాపూర్ మే 8( ప్రజాజ్యోతి )**ఖానాపూర్ పట్టణంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తాలో ఇటీవల ప్రతిష్ఠించిన సంకట విమోచన పంచముఖ హనుమాన్ దేవాలయ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ కు క్యాంపు కార్యాలయంలో గురువారం రాత్రి ఆహ్వానం పలికారు ఈనెల 12న అత్యంత వైభవంగా పంచముఖ హనుమాన్ పెద్ద జయంతిని జరుపుతున్నాట్లు యజ్ఞ హోమాదులతోపాటు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు తెలిపారు ఎమ్మెల్యేను ఆహ్వానించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కార్యదర్శి సభ్యులు తోట హనుమంతు ఎల్ల రాజేశ్వర్ జోగు రాజేశ్వర్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ రాజురా సత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్,బాల సంకుల రాజేందర్ సర్పంచుల ఫోరం కార్యదర్శి సచిన్ కుమార్ మాజీ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ లో ఘనంగా సాగుతున్న రైతు వారోత్సవాలు



**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** ప్రజాపాలన ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఆదిలాబాద్‌లో ఘనంగా రైతు వారోత్స వాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రిమ్స్ ఆడిటోరియంలో 5 వ రోజు మత్స్యశాఖ ఆధ్వ ర్యంలో చేపట్టిన కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ బం డారి అనూష సతీష్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాం త్ రెడ్డితో కలిసి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ముందు గా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ పరిశీలించగా మత్స్యశాఖ ఏడీ లయఖ్ మోహియోద్దీన్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పథకాలను వివరించారు. అనంతరం మున్సి పల్ చైర్ పర్సన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలం గాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ మ త్స్యకారుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఖానాపూర్ చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగించేలా మున్సి పల్ కౌన్సిల్లో చర్చి స్తామని పేర్కొన్నారు. మత్స్య కారులు అభివృద్ధి బాటలో పయనించేలా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్తానని తెలిపారు. చేపలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటా మన్న విష యంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామ న్నారు. భవిష్యత్తులో తన సహాయ సహకారాలు ఎప్పుడు అవసర మైన నేరుగా కలవచ్చని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా మత్స్యకారులు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్విని యోగపరుచుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ

**త్వరితగతిన తరలించాలి రైతులకు ఇబ్బందులు కలగనివ్వద్దు తాసిల్దార్ సుజాత రెడ్డి**



**ఖానాపూర్ మే 8( ప్రజా జ్యోతి )** వాతావరణంలో మార్పులు సంభవించిన దృశ్య ఈదురు గాలులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలక్కుండా వెంటనే ధాన్యన్ని తరలించాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ తహసిల్దార్ సుజాత రెడ్డి అన్నారు శుక్రవారం ఉదయం ఖానాపూర్ మండలంలోని ఖానాపూర్ సత్తెనపల్లి తో పాటు పలు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి పరిస్థితులను సమీక్షించారు మార్కెట్ కమిటీ పిఎసిఎస్ ఐకెపి ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్రాల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నగేష్ తోపాటు కేంద్రాలను తనిఖీ చేసి నిర్వాహకుల వద్దగల రిజిస్టర్లను తనిఖీ చేసి ధాన్యం కొనుగోలు కు తగ్గట్టుగా వెంటనే తరలిస్తే రైతులకు ఇబ్బందులు ఉండవని అన్నారు రైతు కేంద్రాలకు తెచ్చిన వెంటనే వరి మొక్కజొన్న ధాన్యాన్నితూకం చేయాలని సుజాత రెడ్డి అన్నారు

## ఆదిలాబాద్ లో ఘనంగా రెడ్ క్రాస్, తలసేమియా దినోత్సవం

**90 వ సారి రక్త దానం చేసిన సభ్యులు బాల శంకర్ కృష్ణ**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** ప్రపంచ రెడ్ క్రాస్ డే తలసే మియా దినోత్సవంను శుక్రవారం ఆదిలాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. దీనిని పురస్కరించుకొని 90వ సారి రక్తదానం చేసిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ బాల శంకర్ కృష్ణ ను పలువురు అభినందించారు. మే 08 రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జాన్ హ్యాంద్రు దూనాట్ జన్మదిన సందర్భం గా ఆదిలాబాద్ జిల్లా కేంద్రాని కి చెందిన బాల శంకర్ కృష్ణ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చై ర్మన్ 90వ సారి రక్తదానం చేసి తన ఉదారతను చాటుకు న్నా రు. శుక్రవారం బోథ్ కు చెందిన కొండ్లపు సుశీల (65) శస్త్ర చికిత్స నిమిత్తం 90 వ సారి రక్తధానం చేసి వారి ఉదా రతను చాటుకున్నారు. బాల శంకర్ కృష్ణ గత 29 సంవత్స రాల నుండి రెడ్ క్రాస్ సొసైటీ, యువజన సంఘాలలో ఎన్నో సామ జిక కార్యక్రమలకు పెద్ద పీఠ వేసి రాజ్ భవన్ లో సైతం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదిగా రాష్ట్ర ఉత్తమ రక్త దాతపుర స్కారం అందుకున్నారు. గత సంవత్సరం ప్రపంచ రక్త దాతల దినోత్స వం సందర్భంగా దేశంలోనే అరుదైన పురస్కారాలు అందుకొని జిల్లాకు వన్నె తెచ్చిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆధ్వర్యంలో 89వ సారి రక్తధానం చేసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా చేతులమిదిగా ప్రశాంషా పత్రం అందుకొని అందరి మన్ననలు పొందారు. నేటితో 90వ సరి రక్తధానం చేసిన బాల శంకర్ కృష్ణను రక్తదాత సుశీభ వఅని పలువురు అభినందించారు.

## రామగుండం సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు



**చెన్నూర్, 8,మే (ప్ర జా జ్యోతి):** రామగుం డం పోలీస్ కమిషనర్ ను 17వ వార్డు కౌన్సిలర్ అజీముద్దీన్ మహమ్మద్, ఏఎంసీ డైరెక్టర్ చెన్నూర్ ఎం. డి. జైనుల్ అబ్దీన్ మరియు కాంగ్రెస్ నాయకుడు అన్వర్ లు శు క్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, శాంతిభద్రతల పరిరక్షణ, చెన్నూర్ ప్రాంత అభివృద్ధి అంశాలపై సీపీతో చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని వారు అన్నారు. అలాగే ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీపీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## ఆకాశవాణి ఆదిలాబాద్ జిల్లా కు దొరికిన ఒక గొప్పవరం

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆకా శవాణి కీలక పాత్ర పోషిస్తోందని, అది దొరకడం ఆదిలాబాద్ జిల్లా కు ఒక గొప్ప వరం అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శు క్రవారం స్థానిక ఆకాశవాణి కేంద్రంలో 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వాక్ థాన్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ వాక్ థాన్ ర్యాలీ ఆకాశవాణి కేంద్రం నుండి గాం ధీ పార్క్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా చరిత్రలో ఆకాశవాణికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దేశంలో తొలినాళ్లలో ప్రారం భించబడిన మొదటి మూడు ఆకాశవాణి కేంద్రాలలో ఒకటి గా ఆదిలాబాద్ నిలవడం జి ల్లాకు గర్వకారణమని అన్నా రు. అప్పటి నుంచి నేటి వరకు ఈ కేంద్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడా రు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో రేడియో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. ముఖ్యం గా టీబీ ముక్త భారత్ అభి యాన్, ఆరోగ్య పాఠశాల, కె. వి.కె ద్వారా అందుతున్న వివిధ రకాల పథకాలను గిరిజన మారు మూల గ్రామాలలోని ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఆ కాశవాణి అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. టీవీలు లేదా వార్తాపత్రికలు చే రుకోలేని మారుమూల ప్రాం తాల్లో కూడా ఆకాశవాణి స మాచార వారధిగా పనిచేస్తోం దని గుర్తు చేశారు. జిల్లాలోని ఆదివాసీ సంస్కృతి, సంప్రదా యాలను పరిరక్షించడం లో ఆ కాశవాణి పాత్రను పోషిస్తుంద ని, గిరిజన కళలు, ఆర్టిస్ట్ ను రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి వేడుకల్లో ప్రజలందరికీ ప్రదర్శించేలా చర్యలు తీసు కుంటామన్నారు. ఆకాశవాణి కి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్ర మం ద్వారా ఆదిలాబాద్ కు చెందిన ఇప్ప పువ్వు లడ్డు (మహువా లడ్డు) గురించి ప్రస్తావించడంతో, ఈ ప్రాంత విశిష్టత దేశమంతటికీ తెలిసిందని అన్నారు. ఒక చిన్న గొంతుక ఆకాశవాణి ద్వారా దేశవ్యా ప్తంగా ప్రతిధ్వనించడం గొప్ప విషయమని, జిల్లా ఖ్యాతిని పెంచుతున్న ఆకాశవాణి 90 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఉద్యోగులకు, కళాకారులకు హృద యపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆకాశవా ణి అధికారులు కలెక్టర్ కు మె మంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధి కారి రమేశ్వర్, సుమన్పతి రెడ్డి, యాంకర్లు లెనిన్, శ్రోతలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణి ఆదిలాబాద్ జిల్లా కు దొరికిన ఒక గొప్పవరం

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆకా శవాణి కీలక పాత్ర పోషిస్తోందని, అది దొరకడం ఆదిలాబాద్ జిల్లా కు ఒక గొప్ప వరం అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం స్థానిక ఆకాశవాణి కేంద్రంలో 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వాక్ థాన్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథి గా హాజరై ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ వాక్ థాన్ ర్యాలీ ఆకాశవాణి కేంద్రం నుండి గాం ధీ పార్క్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా చరిత్రలో ఆకాశవాణికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దేశంలో తొలినాళ్లలో ప్రారం భించబడిన మొదటి మూడు ఆకాశవాణి కేంద్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ నిలవడం జి ల్లాకు గర్వకారణమని అన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ కేంద్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో రేడియో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయ పడ్డారు. ముఖ్యం గా టీబీ ముక్త భారత్ అభి యాన్, ఆరోగ్య పాఠశాల, కె. వి.కె ద్వారా అందుతున్న వివిధ రకాల పథకాలను గిరిజన మారు మూల గ్రామాలలోని ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఆకాశవాణి అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. టీవీలు లేదా వార్తాపత్రికలు చేరుకోలేని మారుమూల ప్రాంతాల్లో కూడా ఆకాశవాణి సమాచార వారధిగా పనిచేస్తోందని గుర్తు చేశారు. జిల్లాలోని ఆదివాసీ సంస్కృతి, సంప్రదా యాలను పరిరక్షిం చడంలో ఆకాశవాణి పాత్రను పోషిస్తుందని, గిరిజన కళలు, ఆర్కైవ్స్



ను రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి వేడుకల్లో ప్రజలందరికీ ప్రదర్శించేలా చర్యలు తీసు కుంటామన్నారు. ఆకాశవాణి కి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్ర మం ద్వారా ఆదిలాబాద్ కు చెందిన ఇప్ప పువ్వు లడ్డు (మహువా లడ్డు) గురించి ప్రస్తావించడంతో, ఈ ప్రాంత విశిష్టత దేశమంతటికీ తెలిసిందని అన్నారు. ఒక చిన్న గొంతుక ఆకాశవాణి ద్వారా దేశవ్యా ప్తంగా ప్రతిధ్వనించడం గొప్ప విషయమని, జిల్లా ఖ్యాతిని పెంచుతున్న ఆకాశవాణి 90 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఉద్యోగులకు, కళాకారులకు హృద యపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆకాశవా ణి అధికారులు కలెక్టర్ కు మె మంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి రమేశ్వర్, సుమన్వతి రెడ్డి, యాంకర్లు లెనిన్, శ్రోతలు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 8 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన "99 రో జుల కార్యాచరణ - ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లాలో రైతు వారోత్స వాలు అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రో జైన శుక్రవారం రిమ్స్ ఆడిటో రియంలో మత్స్య శాఖ ఆధ్వ ర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, జిల్లాలోని మత్స్య కారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభు త్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి మత్స్య కారుడికి ప్ర భుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడటమే తమ ప్ర ధాన లక్ష్యమని, కేవలం సంప్ర దాయ పద్ధతులకే పరిమితం కాకుండా, చేపల ఉత్పత్తిలో ఆధునిక సాంకేతికతను జో డించడం ద్వారా అధిక దిగుబ డులను సాధించాలని సూచించారు. చేపల పెరుగుదలకు ఆటంకంగా మారిన చెరువుల్లోని అనవసరపు కలుపుమొ క్కల



తొలగింపుతో పాటు, చేపలకు సోకే వ్యాధుల నివారణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యాచర ణ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చే రువ చేస్తున్నామని, మత్స్య కారులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరా రు. చేపల పెంపకంలో తీసుకో వాల్సిన శాస్త్రీయ జాగ్రత్తలు, వ్యాధుల నివారణా చర్యలపై ఈ సందర్భంగా మత్స్య కారు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ఉట్నూర్ మత్స్య మార్కెటింగ్ సొసైటీ కి సంబం ధించిన ప్రొసీడింగ్ ను మత్స్య కారులకు కలెక్టర్ అందజేసి, అ నతంరం స్టాల్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమి టీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మత్స్య శాఖ అధికారి లాయక్ మోహి యుద్దీన్, సంక్షేమ శాఖ అధికా రిమిల్కా, ప్రజాప్రతినిధులు, మత్స్య శాఖ అధికారులు, మ త్స్యకారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొ న్నారు.

## లింగట్లలో కిశోర బాలికల సంఘం ఏర్పాటు



**నేరడిగొండ, మే 08( ప్రజాజ్యోతి):** మండలంలోని లింగట్ల గ్రామంలో శుక్రవారం కిశోర బాలికల సంఘాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఇంద్రకాంతి పథం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో ఐకెపీ సీసీ వెల్లుల్ల పోసాని, వీవో సీడం సుమలత, వార్డు సభ్యులు సీడం సంతోష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐకెపీ సీసీ పోసాని మాట్లాడుతూ.. బాలికలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమ ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేక చిన్న వయసులోనే వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాలను, ఆరోగ్య సమస్యలను బాలికలకు వివరించారు. బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కిశోర బాలికలు, మహిళా సంఘాల సభ్యులు మరియు విగ్నేశ్వర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీఐ నీ అమ్ముకునే కుట్రను బీజేపీ మానుకోవాలి

పరిశ్రమ రక్షణకు కాంగ్రెస్ పో రాటంలో కలిసి రావాలి

పరిశ్రమను పునర్ ప్రారంభం చాలి లేదా నిర్వాసిత రైతుల కు భూములను తిరిగీ అప్ప గించాలి

ఆదిలాబాద్ సీసీఐ సాధన కమిటీ




**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ ను తెరిపిస్తామన్న బీజేపీ హా మీని నిలబెట్టుకోవాలనీ సీసీ ఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్ డిమాండ్ చే శారు. కో కన్వీనర్ వెంకట్ నారాయణ అధ్యక్షతన శుక్రవా రం సుందరయ్య భవనంలో జరిగిన సీసీఐ సాధన కమిటీ స మావేశంలో భవిష్యత్తులో చేపట్టబోయే పోరాట కార్యాచర ణను చర్చించారు. ఈ సంద ర్భంగా సీసీఐ పరిశ్రమ యాజ మాన్యం మున్సిపాలిటీకి చె ల్లించాల్సిన పన్ను బకాయిల ను వెంటనే వసూళ్లు చేయాల నీ, విద్యుత్ శాఖ బకాయిలు వసూళు చేయాలనీ, అప్పటి వరకు డిస్ మెంటల్ చేస్తున్న పనులను నిలుపుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నెల 11 న మున్సిపల్ కార్యాలయం ముందు 14న విద్యుత్ శాఖ కార్యాల యం ముందు ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజలు భాగ స్వామ్య పక్షాల పార్టీల, ప్రజా సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ కొండ రమేష్ , అరుణ్ కుమార్ జగన్ సింగ్ , ఈశ్వర్ దాస్ , కమిటీ సభ్యులు దాసరి రమేష్ బండి ద త్తాత్రి, లోకరీ పోశెట్టిలంక రాఘవులు అన్నమొల్ల కిరణ్ పూసం సచిన్, బొజ్జ ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## జొన్న రైతులు ఆందోళన చెందవద్దు

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్ర భుత్వ నిబంధనల ప్రకారం ప్రతి జొన్న గింజను కొనుగోలు చేస్తామని, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జొన్నల కొనుగోలు నిరం తరాయంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. గతంలో శనగ, సోయాబీన్ కొనుగోళ్ల సమయంలో వచ్చిన అపోహా లకు తావులేదని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ రూపొం దించిన గ్రామవారీ షెడ్యూల్ ప్రకారమే రైతులు తమ జొన్న లను మార్కెట్‌కు తీసుకు రా వాలని సూచించారు. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గడంతో పాటు రైతులకు ఇ బ్బందులు తలెత్తకుండా ఉంటాయని చెప్పారు.ఇప్పటికే జిల్లాలో 13 కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేశామని, అవస రాన్ని బట్టి అదనపు కేంద్రాల ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధి కారులను ఆదేశించిన కలెక్టర్, రైతులు మార్కెట్‌కు వచ్చే ముందు తమ షెడ్యూల్‌ను త ప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

## ఇచ్చోడ మండల ఐకెపి ఏ పిఎం కి వివోల సమ్మె నోటీసు



**ఇచ్చోడ,మే 8, (ప్రజా జ్యోతి)**తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ తా మంతా సమ్మెకు వెళ్తున్నామ ని ప్రకటిస్తూ ఇందిరా క్రాంతి పథం, గ్రామీణ పేద రిక నిర్మూలన (ఐకెపి) వివోలు మండల ఏపీఎంకు సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వము హామీ ప్రకారంగా 20 వేల వేతనం ఇస్తామన్న హామీ అమలు చే యాలని, అర్హులైన వివోలకు సిసి ప్రమోషన్స్ కల్పించాలని, సాధారణ భీమా, ఆరోగ్య భీమా కల్పించాలని, 58 వ జీవోను సవరించాలని తదితర డిమాండ్స్ తో సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సమ్మె నోటీసు ఇచ్చిన వారి లో మండల అధ్యక్షులు టి లక్ష్మణ్ చారి, కార్యదర్శి కోశాధికారి నీరజ, ఉపాధ్యక్షులు రమేష్, గంగాధర్, నికిత సుమన్, అనిత, మండల వివోలు అందరూ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చై ర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, మే 8 (ప్రజా జ్యోతి)**పట్టణంలోని బృందావన్ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ పోశెట్టి కుమారుడు నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేసి, కొత్త ఇంటిలో సుఖ సం తోషాలతో జీవించాలని ఆ కాంక్షించారు. తలమడుగు మండలం కోడద్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ది దారులు ధర్మపురి మీన- సుదర్శన్ నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, పరంకుష్, వెంకటేష్, అలీం, స్థానిక నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**సోనాల మే 8: (ప్రజాజ్యోతి)** సోనాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సాయి రెడ్డి ఇటీవలే స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్, ఈ రోజు వారి ఇంటికెళ్ళి వారి కుమారుడు బద్దం రవీందర్ రెడ్డి ని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్, చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరాం, వజ్జర్ సర్పంచ్ ఆత్రం లక్ష్మణ్,కోట కే సర్పంచ్ సంగ్రామ్, డీసీసీ జిల్లా కార్యదర్శి లోలపు పోశెట్టి, హరి సింగ్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న ముండే శ్రీధర్,తుల అజయ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, మౌలానా తదితరులు ఉన్నారు

## తెల్ల జొన్న పండించిన రైతు లు ఆందోళన చెంద వద్దు

ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

షెడ్యూల్ ప్రకారం మార్కెట్ కు తీసుకురావాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో,మే 8, (ప్రజా జ్యోతి)** తెల్లజొన్న పండించిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఆది లాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తెల్లజొన్నల కొనుగో ళ్లు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే కొనసాగు తాయనివ్య వసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తె లిపారు. రైతులు షెడ్యూల్ ప్రకారం కాకుండా నేరుగా మా ర్కెట్‌కు పంటను తీసుకొచ్చి ఇబ్బందులు పడవద్దని సూ చించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొను గోలు చేస్తుందని, ఎవరూ ఆం దోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్ర క్రియను సక్రమంగా నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రకారం రైతులు తమ పంటను మార్కె ట్ యార్డుకు తీసుకురావాలని, అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణా వకాశం

మే 20న ఆదిలాబాద్ లో భారీ జాబ్ మేళా






**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్ర జా జ్యోతి)** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మరో భారీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ నెల 6 న నిర్వహించిన జాబ్ మేళా కు అనూహ్య స్పందనరావడం జరి గిందని, అదే స్ఫూర్తి తో ఈ నెల 20వ తేదీన మావలలోని చిలుకూరి లక్ష్మి గార్డె న్స్‌లో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ మేళాలో సుమారు 50కి పైగా ఐటీ, సర్వీస్ సెక్టార్, అగ్రికల్చర్, మ్యానుఫ్యాక్చరింగ్, కాల్ సెంటర్స్ వంటి వివిధ రంగాల కు చెందిన ప్రముఖ కంపెనీలు పాల్గొని, 5000కు పైగా ఉద్యో గ అవకాశాలను కల్పించను న్నారని తెలిపారు. అభ్యర్థుల వయోపరిమితిని సరళీకరించి, వివిధ ఉద్యోగాలకు 18 నుండి 33 ఏళ్ల మధ్య ఉన్న వారికి అవకాశం కల్పిస్తూ, ఆ ర్హతలను బట్టి అభ్యర్థులకు ఏ డాదికి ?1.5 లక్షల నుండి ?4 లక్షల వరకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీలు లభించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యు వకులు పోస్టర్లలో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, తమ బయోడే టా లేదా సివిలను సిద్ధం చేసుకుని నేరుగా ఇంటర్వ్యూల కు హాజరు కావాలని ఆయన కోరారు. సందేహాల నివృత్తి కోసం 9666612707, 7981 255978 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించి, జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పి లుపునిచ్చారు.

# గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పశు పోషణే కీలకం




జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపే తం కావడంలో పశుపోషణ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళికలో భాగంగా శుక్ర వారం బేల మండలం సిరిసన్న గ్రామంలో పశువైద్య పశు సం వర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సంవర్ధక చికిత్స, అవగాహన, 'మేలు జాతి దూడల ప్రదర్శన' కార్య క్రమాలకు ఆదిలాబాదు శాస న సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అ తిథిగా హాజరై ప్రదర్శనను ప్రా రంభించారు. ఈ సందర్భంగా ముందుగా కలెక్టర్, సర్పంచ్, అధికారులు గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి, వి విధ జాతుల పశువుల ప్రదర్శ నను, మందుల స్టాళ్ళను తిల కించి వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ మేలు జాతి దూడలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచడం ద్వారా పాల దిగుబడి పెరిగి, రైతులకు అధిక లాభాలు వ స్తాయన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కృత్రిమ గర్భధారణ (ఏ ) వంటి ఆధునిక సౌకర్యాల ను రైతులు విని యోగించుకో వాలని కోరారు. దూడలు పు ట్టినప్పటి నుండి వాటికి సరైన పోషకాహారం, సకాలంలో టీ కాలు అందించడం ద్వారా ఆ రోగ్యకరమైన పాడి సంపదను పెంపొందించుకోవచ్చని రైతులకు సూచించారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ పాడి రైతులకు అన్ని విధాలా అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్ర భుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాల న – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల ప్రణాళిక)లో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం శుభ పరిణామ మన్నారు. రైతులకు అవసర మైన మేలు రకం గడ్డి విత్తనాలు, గడ్డి కటింగ్ మిషన్లను ప్రభుత్వం అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత పాడి పరిశ్రమను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని, జిల్లా లోని పాడి రైతుల సమస్యల ను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు పశువైద్య అధికారులు రైతులకు వివిధ సబ్సిడీ పథకాలు, టీకాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఉత్త మంగా పెంచిన ముర్రా గేదె దూడలు, దేశీవాళీ ఆవుదూడల యజమానులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులుగా పాల క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జె.డి రామారావ్, జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ స్వా మి, బేలా వ్యవసాయ అధికా రి సాయి తేజా, బేలా పశువై ద్య అధికారి దీప్ రథన్, ఎంపీ ఓ మహేష్ సర్పంచ్ కాత్యం పొచక్క ,వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిని పక్కాగా నమోదు చేయాలి






## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)** జిల్లాలో మే 11వ తేదీ నుండి ప్రారంభం కానున్న జనగణ న-2027 హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) ప్రక్రియను ఎటువం టి తప్పులు లేకుండా, అత్యం త పకడ్బందీగా నిర్వహించాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధి కారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టర్ క్యాంపు కార్యా లయం నుండి జనగణన- 20 27 హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబి తా) ప్రక్రియ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన జూమ్ కాన్ఫరెన్స్ నిర్వ హించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియ లో ప్రతి ఇళ్లు, ప్రతి కుటుంబా న్ని ఖచ్చితంగా నమోదు చే యాల్సిన బాధ్యత అధికారు లపై ఉందన్నారు. జనగణన సన్నాహకాల్లో భాగంగా మే 11 నుండి 13 వరకు మొదటి మూడు రోజుల పాటు ఎన్యు మరేటర్లు, సూపర్వైజర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి హెచ్. ఎల్.బి మ్యాపులను సిద్ధం చేసు కోవాలని సూచించారు. మ్యా పింగ్ ప్రక్రియ పూర్తయిన త ర్వాత, జూన్ 9వ తేదీ లోపు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ఇ ళ్ల జాబితాను పూర్తి చేయాల ని గడువు విధించారు. ఈ స ర్వేలో సాంకేతిక పొరపాట్లు జరగకుండా టెక్నికల్ అసిస్టెం ట్లు క్షేత్రస్థాయి సిబ్బందికి నిరంతరం దిశానిర్దేశం చేయాల ని స్పష్టం చేశారు. ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా నమో దు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, ఇందులో నిర్లక్ష్యం వహించ కూడదని అ ధికారులను అప్రమత్తం చేశా రు. నిర్ణీత గడువులోగా లక్ష్యా న్ని పూర్తి చేసి, సెన్సస్-2027 మొదటి దశను విజయవం తం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, రాజే శ్వర్, డిఆర్ఓ స్రవంతి, తహశీ ల్దార్లు, మాస్టర్ ట్రైనర్ శ్రీహరి, సూపర్వైజర్లు, టెక్నికల్ అసి స్టెంట్స్, ఇతర అధికారులు, త దితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ మండల ఐకెపి ఏ పిఎం కి వివోల సమ్మె నోటీసు



**ఇచ్చోడ,మే 8, (ప్రజా జ్యోతి)**తమ సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ తా మంతా సమ్మెకు వెళ్తున్నామ ని ప్రకటిస్తూ ఇందిరా క్రాంతి ప థం, గ్రామీణ పేద రిక నిర్మూ లన (ఐకెపి) వివోలు మండల ఏపీఎం కు సమ్మె నోటీసు అం దజేశారు. ప్రభుత్వము హామీ ప్రకారం గా 20 వేల వేతనం ఇ స్తా మన్న హామీ అమలు చే యాలని, అర్హులైన వివొలకు సిసి ప్రమోషన్స్ కల్పించాలని, సాధారణ భీమా, ఆరోగ్య భీ మా కల్పించాలని, 58 వ జీవో ను సవరించాలని తదితర డి మాండ్స్ తో సమ్మె నోటీసు ఇ చ్చారు. ఈ సమ్మె నోటీసు ఇ చ్చిన వారి లో మండల అధ్య క్షులు టి లక్ష్మణ్ చారి, కార్యద ర్శి కోశాధికారి నీరజ, ఉపాధ్య క్షులు రమేష్, గంగాధర్, నికిత సుమన్, అనిత, మండల వి వొలు అందరూ పాల్గొన్నారు.

## గురు చరిత్ర పారాయణం ము గింపులో హాజరైన ఆదివాసీ కుంరం కోటేష్



**ఇచ్చోడ, మే 8, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామంలో శుక్రవారం గురు చ రిత్ర పారాయణం ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జి ల్లా అధికార ప్రతినిధి కుమ్రం కోటేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోడప వినాయక్ రావ్ మహారాజ్ కాలకిర్త న్ లో కూడా ఆదిలాబాద్ జిల్లా అధి కార ప్రతినిధి ఆదివాసీ ముద్దు బిడ్డ కుంరం కోటేష్ పాల్గొన్నా రు. మేడిగూడ సర్పంచ్ మాడ వి భీంరావ్, పటేల్ దేవరి మ హాజన్ గ్రామ గ్రామల భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## తమిళనాట ఉత్కంఠకు తెర

తమిళనాడు రాజకీయ అనిశ్చితి తెరపడింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ స్వయంగా టీవీకే పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, వీసీకే పార్టీల మద్దతులో విజయ్ మ్యాజిక్ ఫిగర్ సాధించారు. ఆయా పార్టీల మద్దతు లేఖలను గవర్నర్‌కు అందించారు. దీనితో గవర్నర్ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని విజయ్‌ను ఆహ్వానించారు. దీనితో ఏమాత్రం ఆలస్యం చేయకుండా శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు

## అక్రమ పశువుల రవాణా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు

## అన్ని శాఖల అధికారులచే జిల్లా స్థాయి సమన్వయ సమావేశం

## ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గస్తులతో సమావేశం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 8 (ప్రజా జ్యోతి)** రాబోయే బక్రీద్ పండుగ జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమ న్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సం తలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, భద్రతా చర్యలు, సిబ్బంది మోహరింపుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చ ర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అడ్డు కునేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసా గిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చె క్‌పోస్టులో సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో వి ధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కట్టుదిట్టంగా చేప డుతున్నట్లు పేర్కొన్నారు. జం తువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధ నలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవ రూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకో రాదని, వ్యక్తిగత దాడులు లేదా గుంపుల దాడులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అను మానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశాని




కి లోనవకుండా బాధ్యతాయు తంగా ప్రవర్తించాలని, మత పెద్దలు శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్ బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టి నట్లయితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల్లో భయాందో ళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. బక్రీద్ పండుగను పరస్పర మతాలను గౌర వించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.పూర్తి అనుమతులు తీసుకున్న తర్వాతనే పశువులను వధించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిఐలు బిసునీల్ కుమార్, నాగరాజు, పనిధర్, ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గానికి సంబంధించిన వారు తదితరులు పాల్గొన్నారు.

## మా దేశాన్ని కాపాడుకునేందుకు సైనిక చర్యకు సిద్ధం..

తమ దేశంపై దాడులకు దిగుతున్న అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు 1000 శాతం సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. శాంతి చర్చలు జరుగుతున్న ప్రతిసారీ అమెరికా సైనిక చర్యకు దిగుతోందని విమర్శించారు. "ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది. ఇదేమైనా బెదిరించే వ్యూహమా..? లేదా ఇతరుల ఒత్తిడి వల్ల యుద్ధంలోకి చేరిన అమెరికా అధ్యక్షుడి పరిస్థితికి ఫలితమా..? కారణం ఏదైనా ఇరాన్ మాత్రం ఎవరికీ, ఎలాంటి ఒత్తిడికీ తలవంచదు" అని వెల్లడించారు. మరోవైపు ఇరాన్ సైనిక సామర్థ్యం, మిస్సైల్స్ నిల్వలు భారీ స్థాయిలో తగ్గిపోయాయని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సీఐఏ ఇచ్చిన నివేదిక తప్పని అబ్బాస్ అన్నారు. ఆ ప్రచారంలో నిజం లేదని తెలిపారు. అమెరికాను ఎదుర్కొనేందుకు తమ దేశం పూర్తి సిద్ధంగా ఉందని తెలిపారు. తమ ప్రజల్ని రక్షించుకునేందుకు ఇరాన్ ఎలాంటి సైనిక చర్యకైనా1000 శాతం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇరాన్‌లోకి క్షిపణి వ్యవస్థ, నిర్మాణాల్ని ధ్వంసం చేశామంటూ అమెరికా చెప్పుకొంటున్న ప్రచారంలో నిజం లేదని వివరించారు.

## శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా సోమనాథ్ ప్రస్థానం

గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ ఆలయ ప్రస్థానం శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా, విధ్వంసం నుంచి సృజన దాకా సాగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. పదేపదే దాడులు, విధ్వంసాలు ఎదురైనా సోమనాథ్ ఆలయం పునరుద్ధరణకు, కొనసాగింపునకు ప్రతీకగా నిలుస్తూ భారతీయులకు నాగరికతాపరమైన సందేశాన్ని ఇస్తోందన్నారు. ఈ ఆలయ పరిరక్షణ, పునరుద్ధరణతో సంబంధమున్న సర్దార్ వల్లభాయ్ పటేల్, కేఎం మున్షీ, అహల్యాబాయి హోల్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వంటి చారిత్రక ప్రముఖులను ప్రధాని స్మరించుకున్నారు. శతాబ్దాలుగా ఆలయం కోసం త్యాగాలు చేసిన వారికి నివాళిగా, రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. సోమనాథ్ ఆలయాన్ని మే 11న సందర్శించనున్న సందర్భంగా ఆ

# ఆదివాసీల ఇంట 'ఖాకీ'ల కన్యాదానం ఇచ్చోడ సామూహిక వివాహాలకు పాతికేళ్లు

పోలీసులు మీకోసం'లో భా గంగా 108 జంటలు ఒక్క టై న వేళ
పోలీసులే పెద్దలుగా ఉండి.. పుస్తెలు, బట్టల పంపిణీ
పాతికేళ్లు గడిచినా మరువ లేని తీపి గురుతు
నాటి ఎస్సై, విశ్రాంత డీ ఎస్పీ శివప్రసాద్‌కు వెల్లువెత్తు తున్న ప్రశంసలు

ఆదిలాబాద్ బ్యూరో, మే 8, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లా అనగానే దట్టమైన అడవులు, ఆమా యక ఆదివాసీలు గుర్తుకొస్తా రు. ఒకప్పుడు దళాల (నక్స ల్స్) ప్రభావం తీవ్రంగా ఉన్న ఆ రోజుల్లో, గిరిజనులను జ నజీవన స్రవంతిలో కలిపేందు కు పోలీసు యంత్రాంగం న డుంబిగించింది. 'పోలీసులు మీకోసం' అనే బృహత్తర కార్య క్రమానికి శ్రీకారం చుట్టి.. గిరిజ న ప్రాంతాల్లో ఉచిత వైద్య శి బిరాలు, గ్రామసభలు, సంక్షే మ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదివాసీల మన్ననలు పొం దింది. ఈ క్రమంలోనే పేద గిరి జనుల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఇచ్చోడ పోలీసులు నిర్వహించిన 'సామూహిక వి వాహాల' ఘట్టానికి నేటికి సరి గ్గా 25 ఏళ్లు పూర్తయ్యాయి. పాతికేళ్లు గడిచినా ఆనాటి మధుర స్మృతులను జిల్లా ప్ర జలు, లబ్ధిపొందిన ఆదివాసీ లు ఇంకా మరువలేదు.

**108 జంటలకు పెద్దదిక్కుగా నిలిచి..**

సరిగ్గా 25 ఏళ్ల క్రితం ఇచ్చోడ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గి రిజన ప్రాంతాలకు చెందిన 108 జంటలకు అంగరంగ వైభవంగా సామూహిక వివా హాలు జరిపించారు. పోలీసు అధికారులే స్వయంగా పెళ్లి పెద్దలుగా వ్యవహరించి, పేద గిరిజన జంటలకు పుస్తెలు, పెళ్లి బట్టలు (మట్టెలు) పంపి ణీ చేసి కన్యాదానం చేశారు. ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంత పెద్ద ఎత్తున వివాహాలు జరిపించడం అప్పట్లో ఒక సం చలనం. గిరిజనుల గుండెల్లో పోలీసుల పట్ల చెరగని ముద్ర వేసిన ఈ ఘట్టం చరిత్రలో ని లిచిపోయింది. నేటికీ ఆనాటి పెళ్లిళ్ల గురించి ఆదివాసీలు ప్ర త్యేకంగా గుర్తుచేసుకుంటూ పోలీసులకు అభినందనలు తెలుపుతుండటం విశేషం.

**నాడు ఇక్కడ.. నేడు ఉన్నత స్థానాల్లో..**

ఈ సామూహిక వివాహాల కా ర్యక్రమాన్ని విజయవంతం చే యడంలో అప్పటి అధికారుల పాత్ర ఎంతో కీలకం. విశేషం ఏ మిటంటే.. ఆనాడు ఈ కార్యక్ర మానికి సహకారం అందించిన అధికారులు, ప్రజాప్రతినిధు లు నేడు అత్యున్నత స్థానాల్లో ఉన్నారు. అప్పట్లో ఆదిలాబా ద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రామకృష్ణ నేడు రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి హోదా లో ఉండగా, అప్పటి జిల్లా ఎస్పీ మహేష్ భగవత్ నేడు తెలంగాణ రాష్ట్ర శాంతిభద్రత ల అదనపు డీజీ గా సేవలు అందిస్తున్నారు. అలాగే, అప్ప టి బోథ్ ఎమ్మెల్యే గోడం నగేష్ నేడు ఆదిలాబాద్ ఎంపీగా ప్రా తినిధ్యం






వహిస్తున్నారు. ఈ అద్భుత ఘట్టానికి క్షేత్రస్థాయి లో నేతృత్వం వహించిన అ ప్పటి ఇచ్చోడ ఎస్సై శివప్రసా ద్ ఇటీవలే డీఎస్పీగా పదవీ విరమణ పొందారు.

**నా జీవితం ధన్యమైంది : వి శ్రాంత డీఎస్పీ శివప్రసాద్**

ఈ సామూహిక వివాహాలకు 25 ఏళ్లు పూర్తయిన సంద ర్భంగా అప్పటి ఇచ్చోడ ఎ స్సై, విశ్రాంత డీఎస్పీ శివప్రసా ద్ నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ "నా విధి నిర్వహణలో, నా హ యాంలో 108 మంది పేద గిరి జన జంటలకు వివాహాలు జరిపించడం నా జీవితంలో మర్చిపోలేని అనుభూతి. అది నాకు ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చింది. నా జన్మ ధన్యమైం ది. అప్పటి కలెక్టర్, ఎస్పీ, ప్ర జాప్రతినిధులు, తోటి అధికా రులందరి సంపూర్ణ సహకారం తోనే ఆనాడు ఆ సామూహిక వివాహాలను విజయవంతం గా నిర్వహించగలిగాం" అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.